17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 21 జూన్ 2024 పేజీలు 9




- ఫీజులు ఘనం ... నియంత్రణ శూన్యం
- అధిక ఫీజులతో తల్లిదండ్రులను పీల్చిపిప్పిచేస్తున్న ప్రైవేటు స్కూల్
- ప్రైవేటు స్కూల్ చదువు సురక్షితమేనా..?
- కనిపించని ప్లే గ్రౌండ్స్ పట్టించుకోని అధికారులు

హయత్ నగర్, మేజర్ న్యూస్ :హయత్ నగర్, అబ్దుల్లా పూర్ మెట్ మండలం కేంద్రంలోని విద్యాసంస్థలో చాలీచాలని గదుల్లో వెంటిలేషన్ కూడా సరిగ్గా లేక ఎప్పుడు లైట్ల వెలుతూరు మధ్య చదువులు చెబుతూ పిల్లలకు మానసిక ఉల్లాసం లేకుండా చేస్తూ విద్యాబోధనను అందిస్తూ విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యేలా చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులందరూ అమ్యామ్యాలకు అలవాటు పడి అటు వైపు చూసిన దాఖలాలు లేవు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించే నిమిత్తం, ముక్కుపచ్చలారని వయస్సులోనే ప్రైవేటు పాఠశాలల్లో చేరిన తమ పిల్లలు 2 ఇంగ్లీష్ మాటలు, చెబుతూంటే మురిసిపోతే వేలు, లక్షల రూపాయలు ఫీజులు కడుతూ తమ జీవితాలను గడుపుతున్నారు. బాల్యం నుంచే మార్కులు, గ్రేడులే లక్ష్యంగా జీవిత ప్రయాణం కొనసాగుతోంది. చేరిన విద్యార్థులను, చేర్పించిన తల్లితండ్రులకు యాజమాన్యం చుక్కలు చూపిస్తున్నట్లు ఆరోపణలు సైతం ఉన్నాయి. సాయంత్రం అయితే పార్కింగ్ సౌకర్యంలేకపోవడంతో పిల్లలు రోడ్డుపై పడికావులు కాస్తూ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితి మిగతా 2లో

### ఆరోగ్యవంతమైన సమాజ లక్ష్యం కోసం

# రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది నిధుల వెచ్చింపు







ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర రవాణా ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోకల్సి జ్యోతి ప్రజ్వలన గావించి పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లా డుతూ రక్త హీనత, నీరసం, చదువులో వెనుక బడటం వంటి ప్రధాన లక్షనాలకు నులి పురుగులే ప్రధాన కారణ వ ు ని, ఆరోగ్యవే ు మహాభాగ్యంఅని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నులిపురుగల నిర్మూలనతోనే పిల్లల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వంప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కోట్లాది రూపాయాలు వెచ్చిస్తుందన్నారు. మిగతా 2లో

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆరోగ్యవంతమైన సమాజమే తమ ప్రభుత్వ లక్ష్యమని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం ఉదయం రాజ్‌భవన్

# ఎల్లంపల్లిలో ఎమర్జెన్సీ పంపింగ్ పనుల పరిశీలన

- ఎల్లంపల్లిలో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభం
- మొత్తం 20 పంపుల ఏర్పాటు
- ప్రస్తుతం ఏడు పంపుల ద్వారా నీటి ఎత్తిపోత
- నీటి లభ్యతను బట్టి దశలవారీగా మిగతా పంపుల ప్రారంభం
- వెల్లడించిన ఎండీ సుదర్శన్ రెడ్డి
- ఎనిమిదేళ్ల తర్వాత ఎల్లంపల్లిలో ఎమర్జెన్సీ పంపింగ్.



హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముర్ముర్ వద్ద ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ పంపింగ్ పనుల్ని ఎండీ సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. గురువారం జలమండలి అధికారులతో కలిసి ప్రాజెక్టుకు వెళ్లి.. పంపింగ్ పనులు పరిశీలించారు.ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు.. ముందు జాగ్రత్త చర్యలుగా పంపింగ్ ప్రారంభించామని తెలిపారు. మొత్తం 20 పంపులు ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో ప్రస్తుతం 7 పంపుల ద్వారా నీరు ఎత్తిపోస్తున్నట్లు వెల్లడించారు. మిగతా 2లో

## కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి , షాదీముభారక్ లాంటి ప్రజా రంజక పథకాలు ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి అని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. సుల్తాన్‌నగర్‌లోని షంషేర్ ఫంక్షన్ హాలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీముభారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిప్యూటీ ఎంఆర్ఓ నవీన్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కిరణ్ రాజ్, డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ఎంఐఎం నాయకులు మహ్మద్ అజర్, నేతలు నజీర్, ఫెరోజ్, అన్వర్, అఫ్జల్, ఆమీర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు జావిద్, అజీం, రసూల్, పోతరాజు నర్సింగ్, బాలకృష్ణ , మహిళా నేతలు, కళ్యణి, జులేఖ, సుజాత, సరిత స్రవంతి పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ లక్ష్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది నిధుల వెచ్చింపు

**మొదటిపేజీ తరువాయి...** విద్యతోపాటు సంస్కారవంతులు కావాలని, సమాజంలో ఆణిముత్యంలా బ్రతకాలన్నారు. ఈ సందర్భంగా నులుపురుగుల నివారణ పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి ఆవిష్కరించారు. 1-19 సంవత్సరాలవరకు ఉన్న పిల్లలకు ఈ మందులు వేయడం జరుగుతుందని, శారీరక ఏదుగుదల సక్రంగా ఉండాలంటే ఈ మాత్రలు వేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ టాబ్లెట్స్ వేయించాలని ఆయన కోరారు. భవిష్యత్‌లో ఆరోగ్యానికి సంబంధించిన మరిన్ని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్యే దానం నాగేందర్,కార్పొరేటర్ విజయారెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్రా వెంకటేశం,హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరి క్రిస్టినా జెడ్.చోంగ్తు,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్వీ కర్ణన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,డి.ఎం.హెచ్.ఓ. డా. జె. వెంకటి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి తదతరులు పాల్గొన్నారు.

### పదేళ్లలో ఎలక్ట్రానిక్స్ రంగం 400% వృద్ధి : సెల్కాన్ గ్రూప్ సిఎండీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గడిచిన పదేళ్లలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ రంగం 400 శాతం వృద్ధి నమోదు చేసిందని సెల్కాన్ గ్రూపు సిఎండి వై గురు అన్నారు. ప్రస్తుతం రూ.1.2 లక్షల కోట్ల మొబైల్ ఫోన్ల ఎగుమతులు జరుగుతున్నా యన్నారు. ఈ రంగంలో ఎగుమతులకు ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప అవకాశాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన ఐటి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్‌ను గురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఏపి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీకి పవర్‌హౌస్‌గా మార్చడాంకి రాబోయే రోజుల్లో ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. రాష్ట్రాన్ని ఐటి హబ్‌గా మార్చడానికి, అభివృద్ధి చేయడానికి సిద్దంగా ఉన్నామని నారా లోకేష్ పేర్కొన్నట్లు తెలిపారు.

## అలరించిన సంగీత విభావరి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సంతోష్ ఆర్ట్స్ మరియు సమీర్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో త్యాగరాయ గాన సభలో జరిగిన సంగీత విభావరి శ్రోతలను అలరించింది. ఈ సందర్భంగా నాయకురాలు రమాదేవి జన్మదినాన్ని అతిథుల మధ్యలో వేడుకగా జరిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య సమాఖ్య తెలంగాణ ఉపాధ్యక్షులు ,వాసవి ఆర్ట్స్ థియేటర్స్ అధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ ,ఐవీఎఫ్ మెంబర్ మారం సురేష్ బాబు, సినీ యాక్టర్ మాణిక్, సింగర్ జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూలా.. జైలా

**మొదటిపేజీ తరువాయి...**నెలకొంది.రోజు సాయంత్రం స్కూలన విడిచిపెట్టే వేళలో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవ్వడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఫీజుల విషయంలో ముక్కు పిండి వసూలు చేస్తూ, ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్కారు నిబంధనలు లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగానడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు యద్ధేశ్చగా ఫీజుల దందా కొనసాగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలను అతిక్రమిస్తున్నా తమకేమి పట్టనట్లుగా విద్యాశాఖ అధికారులు ఉంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలను కాకుండా వారు రూపొందించిన పాఠ్యపుస్తకాల ద్వారా బోదన చేస్తున్నారు. వాటిని తమ పాఠశాలల్లోనే కొనాలని చెప్పి ఫీజులకు, పుస్తకాలకు లింకు పెడుతున్నారు. మరికొన్ని చోట్ల పుస్తకాలు, యూనిఫాం, తమ వద్దే కొనాలని ఆదేశిస్తూ చివరకు ఫీజు కట్టడం తప్పనిసరి ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుని ఫీజుల నియంత్రణ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. అసలు ఈ విద్యాసంస్థలో విద్యాహక్కు చట్టం అమలు జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. బహుళ అంతస్తు భవనం కావడంతో ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని, కానీ ఇక్కడ అటువంటి ఏర్పాట్లు మచ్చుకైనా కనిపించవు. ప్రభుత్వ మార్గదర్శకాలతో ఈ పాఠశాలకు సంబంధంలేదు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించిన, అక్రమాలకు పాల్పడినా, విద్యార్థుల నుంచి బలవంతు ఫీజులు వసూలు చేసినా తమపై చర్యలు తీసుకునే దమ్ము ఎవరికి ఉందంటూ వారే ఆ పాఠశాల కరస్పాండెంట్ స్వయంగా సవాల్ విసురుతున్నారు.

నిర్వహణ వారి ఇష్టారాజ్యం

ఫీజులపై ఖచ్చితమైన చట్టం లేకపోవడం ఆ పాఠశాల పాలిట వరంగా మారింది. భారీ ఎత్తున ప్రచారంతో విద్యార్థులను ఆకర్షిస్తుండడంతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తుపై ఆశతో అనేక కష్టాలు పడుతూ ఆ స్కూల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజుల దోపిడి చేస్తున్న కూడా ఈ పాఠశాల గురించి అధికారలు అసలు పట్టించుకోవడం లేదు. పాఠశాల తరగతి గదులు జైళ్ళను తలపిస్తున్నాయి. ఉదయం రూంలోకి వెళ్ళిన విద్యార్థి సాయంత్ర వరకు బయటకు వచ్చేది లేదు. కొన్ని గంటల పాటు కదలకుండా, మెదలకుండా రూంలో కూర్చోబెట్టి యంత్రంలా వారిని రద్దుతుండడంతో వారు మానసికంగా, శారీరకమైన రుగ్మతలకు గురవుతున్నారు. ఎవరైనా పిల్లలు ఇబ్బందిగా ఉందని మొరపెట్టుకున్నా విడిచిపెట్టరు సరికదా అటువంటి విద్యార్థులపై తమ శాడిజమంతా ప్రదర్శిస్తారు. అలాంటి పాఠశాలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటి వరకు ఏ చర్య కూడా తీసుకోలేదని ఇక్కడ ప్రైవేటు స్కూళ్ళపై కొరడా ఝులిపించాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎల్లంపల్లిలో ఎమర్జెన్సీ పంపింగ్ పనుల పరిశీలన







**మొదటిపేజీ తరువాయి...** అవసరాన్ని, నీటి లభ్యతను బట్టి.. మిగిలిన పంపులను కూడా దశల వారీగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గోదావరి పథకం ద్వారా నగరానికి 168 ఎంజీడీల నీరు తరలించనున్నట్లు వివరించారు.

నీటి కొరత రాకుండా..

వర్షపాతం తక్కువ నమోదు కావడంతో ఎగువనున్న కడెం ప్రాజెక్టు నుంచి ఎలాంటి వరద లేదు. దీంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం క్రమంగా తగ్గడం ప్రారంభమైంది. ఇది ఇలాగే కొనసాగితే హైదరాబాద్ నగరానికి గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ద్వారా అందించే నీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడతాయి. అందుకే అలాంటి ఇబ్బందులు రాకముందే.. ముందు జాగ్రత్త చర్యగా ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు.

కీలక ప్రాంతాలకు నీటి సరఫరా..

ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో ఎక్కువ నీరు ఉంటే, గ్రావిటీ ద్వారా ముర్మూర్ లోని పంప్ హౌజ్ కు తీసుకొచ్చి.. అక్కడి నుంచి పంపింగ్ ద్వారా సిద్దిపేట్ దగ్గర్లోని మల్లారం పంప్ హౌజ్‌కు తరలిస్తారు. తర్వాత అక్కడి నుంచి నగరానికి సప్లై చేసేవాళ్లు. కానీ ఇప్పుడు నీటి మట్టం తగ్గిపోవడంతో ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీటి తరలింపునకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్‌లోని కీలక ప్రాంతమైన ఐటీ కారిడార్ పరిధిలోకి వచ్చే.. మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, లింగంపల్లి, మియాపూర్, చందానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, కుత్బుల్లాపూర్, అల్వాల్, మల్కాజ్ గిరి తదితర ప్రాంతాలకు గోదావరి జలాల ద్వారానే నీరు అందిస్తున్నారు.

ఎనిమిదేళ్ల విరామం తర్వాత..

దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీరు సరఫరా చేశారు. చివరి సారిగా ఇక్కడి నుంచి 2016లో ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తిపోసి హైదరాబాద్‌కు తరలించారు. మరోవైపు ఇప్పటికే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై పథకంలో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో ఎమర్జెన్సీ పంపింగ్ ఏర్పాటు చేసి, నీటిని తరలిస్తున్నారు.

ఎమర్జెన్సీ పంపింగ్ పనులు పరిశీలించిన తర్వాత ఈ పర్యటనలో ఎండీ సుదర్శన్ రెడ్డి ముర్మూర్ లోని గోదావరి డ్రింకింగ్ వాటర్ ప్రాజక్టు పంప్ హౌజ్ ను సందర్శించి, స్కాడా రూం రికార్డులు పరిశీలించారు. ఆ తర్వాత మల్లారంలోని నీటి శుద్ధి కేంద్రాన్ని సైతం సందర్శించారు. అక్కడ నీటి శుద్ధి జరిగే ప్రక్రియ, నీటి పరీక్షల వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో కొత్త నీరు చేరే అవకాశం ఉన్నందున... ఆ సమయంలో గంటకు ఒకసారి శాంపిల్ తీసి టెస్ట్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి, జీఎం బ్రిజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నయాచారి జన్మదినోత్సవ వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన విశ్వకర్మ నాయకులు, మిత్రులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు తల్లోజు చెన్నయాచారి 58వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ నాయకులు, విశ్వకర్మ నాయకులు, మిత్రలు పెద్ద ఎత్తున పాల్గొని చెన్నయ్యాచారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం, ముఖ్య నాయకులు పులిగిల్ల శ్రీనివాసచారి, పెద్దకొలిమి బ్రహ్మచారి, రాష్ట్ర సలహదారులు కనపర్తి లక్ష్మణాచారి, దన్నోజు శేఖరాచారి, సురేష్ చారి, లింగాచారి, లక్ష్మణ్, సూర్య, వెంకటేష్, కిరణ్, యాదయ్య తదితరులు ఉన్నారు.

## వనస్థలి కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### జోనల్ కమిషనర్‌ను కలిసి విన్నవించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి తగిన నిధులు మంజూరు చేయించి కృషి చేయాలని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిదులతో కలిసి జిహెచ్‌ఎమ్‌సి ఈస్ట్ జోనల్ కమీషనర్‌ను కలిసిన వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని క్రిష్టియన్ కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీ, మల్లికార్జునకాలనీ, యశోదరనగర్, వెంకటరమణి కాలనీలలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో పాటు స్ట్రీట్ లైట్స్, మెయిన్ వాల్స్ సమస్యలు ఉన్నాయని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు, ప్రతినిదులు పాల్గొన్నారు.

## నెక్సస్ సెలెక్ట్ మాల్స్‌కు.. బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయుష్మాన్ ఖురానా



హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రీమియర్ షాపింగ్, డైనింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ కు గమ్యస్థానాలు అయిన నెక్సస్ సెలెక్ట్ మాల్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా నియమితులయ్యారు. భారతదేశపు మొట్టమొదటి లిస్టెడ్ రిటైల్ మాల్స్ ఇవి. నెక్సస్ కు దేశవ్యాప్తంగా 17 మాల్స్ కలవు. లక్షలాది మందికి ఉత్సాహపూరిత షాపింగ్ అనుభవాలు అందించాలన్న లక్ష్యంతో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రయాణంలో ఈ కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. అన్ని వయసుల ప్రేక్షకులు ఆయుష్మాన్ ఖురానాతో కనెక్ట్ అయ్యారు. ఆయన డైనమిక్ పర్సనాలిటీ, ట్రెండ్‌సెట్టింగ్ అప్పీల్ నెక్సస్ సెలెక్ట్ మాల్స్‌కి సరైన ప్రతినిధిగా చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సందర్భంగా బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా మాట్లాడుతూ ఇంటికి తిరిగి వస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ఎప్పుడూ అగ్రశ్రేణి రిటైల్, వినోదాన్ని అందించడంలో ముందంజలో ఉంటుందన్నారు. మరోసారి భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిశాంక్ జోషి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఖురానాను స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. వినియోగదారుల కోసం ప్రత్యేకమైన, ఆకర్షణీయమైన షాపింగ్ అనుభవాలను అందించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## కార్మికుల పక్షపాతి మాధవరం సుదర్శన్ రావు బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దివంగత మాధవరం సుదర్శన్ రావు కార్మిక పక్షపాతి అని కార్మిక లోకానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కొనియాడారు. సుదర్శన్ రావు 66వ జయంతిని పురస్కరించుకొని మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్ లో కార్మికులు ఏర్పాటుచేసిన ఆయన విగ్రహానికి బండి రమేష్ కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సుదర్శన్ రావు నిత్యం కార్మికులకు పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమించిన గొప్ప మానవతావాది అన్నారు. ఈ సందర్భంగా కార్మికుల నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు.



మూసా పేట లోని పంచశీల స్కూల్ లో మై స్టోరి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సహాయ బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్రేక్ ధ సైలెన్స్ పీరియడ్స్ నేచురల్ అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. పీరియడ్స్ గురించి ఎన్ జీఓ సంస్థ బ్రాంచ్ హెడ్ కృతిక నరేందర్ అమ్మాయిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ జీ ఓ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను నులిపురుగుల నుంచి రక్షించండి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పిల్లలలో నులి పురుగులను నివారించి ఆరోగ్యకరమైన పౌరులను సమాజానికి అందించాలని పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం అంతర్జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని కాచిగూడ లోని ప్రభుత్వ బాలురు మరియు బాలికల ప్రైమరీ ఉన్నత పాఠశాలలు జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ... పిల్లలకు ఆరోగ్య సూత్రాలను సూచించారు. 18 సంవత్సరాలలోపు పిల్లలు ఆహార పదార్థాలను తీసుకునేటప్పుడు చేతులను పదార్థాలను శుభ్రంగా కడగాలని సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలను తీసుకొని నులిపురుగులను నివారించుకోవాలని తెలిపారు. సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి ,డీఈవో విజయలక్ష్మి, డిప్యూటీఈవో సుమన్ ,ప్రైమరీ హెల్త్ నర్స్ రామలక్ష్మి ,మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీనా నాయక్ ,డాక్టర్ రమేష్, డిపిఎం ఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కృషి- కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : నులిపురుగుల నివారణకు ప్రతి విద్యార్థి ప్రభుత్వం సరఫరా చేసే నివారణ మందును వేసుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. డివిజన్ పరిధిలోని నందనవనం భూపేష్ గుప్తా నగర్ లోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం సరపర చేసిన టాబ్లెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న నులిపురుగుల నివారణ మందులను ప్రతి ఒక్కరు వేసుకోవాలని కోరారు.

## తాన్‌సేన్ రెస్టారెంట్ ప్రారంభించిన ఓబ్రీస్ గ్రూప్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐదు దశాబ్దాల కలినరీ వారసత్వంతో, ఆహార ప్రియులకు విభిన్న రుచులను అందిస్తూ అలరిస్తోన్న ఓబ్రీస్ గ్రూప్, మొఘల్ శకం యొక్క వైభవాన్ని వాయువ్య ప్రాంతపు అద్భుతమైన పాకశాస్త్ర వారసత్వంతో మిళితం చేసి తాన్సేన్ రెస్టారెంట్ ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ రెస్టారెంట్ ప్రముఖ సంగీత విద్వాంసుడు తాన్సేన్ నుండి ప్రేరణ పొందింది, అతని అసాధారణమైన స్వరకల్పనలు మరియు వినూత్న స్ఫూర్తి ఒక యుగపు సారాన్ని వైభవాన్ని భారతీయ శాస్త్రీయ సంగీతంపై చెరగని ముద్ర వేసింది. ఈ రెస్టారెంట్ అతని వారసత్వాన్ని గౌరవిస్తుంది మరియు సంప్రదాయాన్ని, అత్యున్నత పాక శాస్త్ర నైపుణ్యంతో సజావుగా మిళితం చేస్తూ అతని సృజనాత్మకత మరియు శుద్ధీకరణ స్ఫూర్తిని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రెస్టారెంట్ సూక్ష్మ అంశాలకు సైతం ప్రాధాన్యత అందిస్తూ రూపొందించబడింది. తాన్సేన్ వద్ద, అతిథులు కవితాత్మకంగా మరియు ప్రశాంతంగా ఉండే వాతావరణంను ఆలింగనం చేసుకుంటారు. సున్నితమైన నీటి ప్రవాహం గాలికి ఆహ్లాదకరమైన లయను జోడిస్తుంది, అయితే సూఫీ గాయకులు ప్రత్యక్షంగా పాడుతూ శ్రావ్యమైన పాటలతో మిమ్మల్ని అలరించనున్నారు. బంగారు వర్ణాలతో అలంకరించబడిన డెకర్, మొఘల్ కోర్టుల వైభవోపేత గాంభీర్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఉర్దూ సాహిత్య సౌందర్యం నుండి ప్రేరణ పొందిన మన భాష మరియు సేవ గత యుగం యొక్క రూప లావణ్యం మరియు మనోజ్ఞతను ప్రదర్శిస్తాయి. హైదరాబాదీ మరగ్-హాజెల్‌నట్ మరియు రోజ్ ఎసెన్స్‌తో కలిపిన మసాలా మటన్ సూప్‌తో సహా వివిధ రకాల వంటకాలను అతిథులు ఆస్వాదించవచ్చు. మెయిన్ కోర్సులో గ్రీన్ చికెన్ కర్రీ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి, ఇది మిరపకాయ, కొత్తిమీర మరియు పచ్చి మామిడి సమ్మేళనానికి ప్రసిద్ధి చెందింది. సాంప్రదాయకంగా ఫ్లాట్ గ్రానైట్ రాళ్లపై వండిన చారిత్రాత్మక పథర్-కా-గోష్ ఉంటాయి. ఈ సందర్భంగా ఓబ్రీస్ గ్రూప్ యజమాని అమర్ ఓబ్రి కన్సల్టెంట్ చెఫ్ అనూజ్ వాధావన్ లు మాట్లాడుతూ "తాన్సేన్ వద్ద , మొఘల్ శకంలోని వైభవం , వాయువ్య సరిహద్దు లోని గొప్ప వంటల వారసత్వాన్ని కలిసే ప్రపంచంలో మేము మిమ్మల్ని తీసుకువెళ్లనున్నాము. మేము లెజండరీ సంగీతకారుడు తాన్సేన్ నుండి ప్రేరణ పొందాము. ఇక్కడ, మొఘల్ శకం యొక్క గొప్ప కలినరీ సంప్రదాయాలు సమకాలీన భోజనాలతో సజావుగా మిళితం చేయబడ్డాయి, దీని ఫలితంగా చరిత్ర, సృజనాత్మకత మరియు గ్యాస్ట్రోనమీ యొక్క స్వచ్ఛమైన ఆనందాన్ని పొందుపరిచే రుచుల వేడుక జరుగుతుంది. సంప్రదాయం మరియు ఆవిష్కరణల కలయికకు తాన్సేన్ ప్రాతినిధ్యం వహిస్తుంది, అభిరుచుల మొజాయిక్‌ను సృష్టించి, జిహ్వ అభిరుచి ఉత్తేజపరిచి, మనతో కలిసి భోజనం చేసే వారందరిపై శాశ్వతమైన ముద్ర వేస్తుంది. గొప్ప అనుభవాలు మరియు చిరునవ్వుతో కూడిన ముఖాలతో మా అతిథులకు సేవను కొనసాగించాలని మేము ఆశిస్తున్నాము..." అని అన్నారు.

## గెలిచినవారు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. నియోజకవర్గ పరిధిలోని ఇందిరానగర్ లో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా పుట్టపాక మధు గెలిచారు. ఈ సందర్భంగా బాలనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో మధు తో పాటు అసోసియేషన్ సభ్యులు గురువారం బండి రమేష్ గారిని ను బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ గారు వారిని అభినందించారు. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని వాటిని పరిష్కరించేందుకు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## అప్పుడు ఐటిఐ కేంద్రాలు... మరింత టెక్నాలజీతో ఇప్పుడు ఏటీసీ కేంద్రాలు : సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కెసిఆర్ న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. గాంధీ భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంకేతిక నైపుణ్యాల కోసం ఐటిఐలను ఏటిసిలుగా మార్చడానికి రెండువేల మూడువందల కోట్ల రూపాయలు కేటాయించినందుకు టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, కాల్వ సుజాత గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు హైదరాబాద్ కి ఏ జిల్లా నుంచి ఎవరు వచ్చినా ఐటీఐ సర్టిఫికెట్ ఉంటే ఏ కంపెనీలో అయినా ఉద్యోగం దొరికేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఐటీఐ లు నిరుపయోగంగా మారాయని అన్నారు. ఐటీఐ ల్లో నేర్పించే నైపుణ్యాలు విద్యార్థులకు ఉపయోగం లేకుండా పోయాయని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని సాంకేతిక, పారిశ్రామిక నగరంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు చాలా రోజుల తరువాత మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ ఐటీఐలకి పునర్వైభవం తీసుకురావాలని మన ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో రెండువేల మూడువందల కోట్ల రూపాయలు కేటాయించి భవిష్యత్ తరాలకి, విద్యార్థులకి మంచి భవిష్యత్ ఇవ్వాలని మంచి నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. హరీష్ రావు తప్పులు మాట్లాడుతున్నారని, చంద్రబాబుని చూసి నేర్చుకోండి అని హరీష్ రావు మాట్లాడే మాటలకి కొంచమైనా విజ్ఞత ఉందా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలు మంత్రిగా ఉండి ఈ రాష్ట్రాన్ని ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన హరీష్ రావు కెసిఆర్ ఘనత అన్నారు. కెసిఆర్ 3 రూపాయల 4 రూపాయల లోపు వచ్చే విద్యుత్ ని 6 రూపాయల పెట్టి కొని, ఎనభైతొమ్మిది వేల కోట్ల రూపాయల నాశనం చేసారని డిస్కంలన్నింటిని అప్పుల పాలు చేసారని అన్నారు. కెసిఆర్ మీరు తప్పు చేయకపోతే మీరు ఎటువంటి అవినీతికి పాలుపడకపోతే మీరు నిజాయితీగా చేసి ఉంటే మీకు న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలని డిమాండ్ చేసారు.

IN THE COURT OF THE HON'BLE
JUNIOR CIVIL JUDGE, RANGA REDDY
DISTRICT, AT: HAYATHNAGAR
0.S.N0.422 OF 2024

BETWEEN:
KETHAVATH MAJI And others .. PLAINTIFFS
AND
THE TAHSILDAR Abdullahpurpet Mandal And others .. RESPONDENTS
To
D-2
ALL CONCERNED

NOTICE

The Plaintiffs had filed the above suit seeking to declare them as the legal heirs of deceased Kethavath Poolsing in respect of Semi-Finished House on Plot No.18, admeasuring 150 sq.yds or 125.41 sq.mts, Ground Floor 1125 sft, First Floor 1100 Sft, Second Floor 900 Sft total plinth area of 3125 sft in Sy.No.198, situated at Turkayamjal Village, the then Hayathnagar Mandal and now Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.17, South:Plot No.19, East: 25 Feet Wide Road and West: Plot No.25. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 15.07.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- S.SRINIVAS NAIK, J.CHINNA, M.Lalu Naik, A.Anil
Advocates,
2-15, Manthangowrelly Village,
Mancha! Mandal,
Ranga Reddy District.

# తలసాని శంకర్ యాదవ్‌కు ఘన నివాళులు

## పార్టీకి అతీతంగా నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు







డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్‌బీ మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ కు పలువురు ఘన నివాళులు అర్పించారు. తలసాని శంకర్ యాదవ్ ఈ నెల 10 వ తేదీన మరణించగా గురువారం సికింద్రాబాద్ లోని ఎస్బిఐ టి ఆడిటోరియంలో కుటుంబ సభ్యులు దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రులు హరీష్ రావు, మహమూద్ అలీ, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, సబితా ఇంద్రారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ లు మధుసూదనాచారి, ఎగ్గె మల్లేశం, బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్యే లు కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీ లుబడుగుల లింగయ్య యాదవ్, వినోద్ రావు, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే లు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, బొల్లం మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు సోమా భరత్ కుమార్, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజీవ్ సాగర్, పల్లె రవి కుమార్, కంటోన్మెంట్ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి నివేదిత, యాదవ సంఘాల నాయకులు రాజారామ్ యాదవ్, గోవర్ధన్ యాదవ్, అరిగెల నాగేశ్వర్ యాదవ్, పలువురు కార్పొరేటర్ లు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ కు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, విప్ లు బీర్ల ఐలయ్య, లక్ష్మణ్, ఎమ్మెల్యే లు దానం నాగేందర్, రాజ్ ఠాకూర్, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రోహన్ రెడ్డి లు నివాళులు అర్పించారు. సికింద్రాబాద్ లోని ఎస్బిఐ టి ఆడిటోరియంలో నిర్వహించిన శంకర్ యాదవ్ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. వారు శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన అనంతరం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.



కాప్రా ,మేజర్ న్యూస్. చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం పుస్త కాలను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పంపిణీ చేశారు. .ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు విజయ్‌కుమార్ ఉపాధ్యా యు లు నాయకులుపాల్గొ న్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూ డబ్ల్యూజె) రాష్ట్ర కోశాధికారిగా. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ కు చెందిన మోతే వెంకటరెడ్డి ని నియమించారు. గురువారం ఖమ్మంలో జరిగిన టియుడబ్ల్యూజే రాష్ట్ర మూడవ మహాసభలో నూతన కమిటీని ప్రకటించారు.

## నులి పురుగుల మాత్రలతో సంపూర్ణ ఆరోగ్యం

### ప్రధానోపాధ్యాయురాలు పద్మజా కుమారి



చార్మినార్, మేజర్ న్యూస్:నూలి పురుగుల మాత్రలు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగిస్తాయని పురానాపూల్ లో గల ఎస్వీ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజా కుమారి అన్నారు. గురువారం నాడు పాఠశాల ప్రాంగణంలో జాతీయ నూలి పురుగుల దినోత్సవ సందర్భంగా నూలి పురుగులను విద్యార్థులకు వేసిన తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రోజురోజుకు కొత్త కొత్త వైరస్ లు ప్రాణాంతకమైన వ్యాధులకు దారి తీస్తున్నాయన ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించుకోవాలనివారు. కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు డాక్టర్ ఎస్. విజయ భాస్కర్, సీనియర్ టీచర్స్ జ్యోతి, ప్రద్యుమ్న రెడ్డి, బల్వంత్ రెడ్డి,కౌసర్ ఫాతిమా, శ్రీనివాస్,పురానాపూల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. సురేష్ కుమార్, ఆశా వర్కర్లు రజని, రజనీ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ విలేజ్ లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పరిశుభ్రంగా ఉండడం అలవరచుకోవాలని, భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. నులి పురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపంతో, రక్త హీనత తో అలసటగా ఉండడం, శారీరక మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారన్నారు. వాటి నివారణకు గాను ప్రతి ఆర్నెల్లకోసారి నులి పురుగుల నివారణకు మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిత గారు, రాజుగారు, ఏఎన్ఎం స్వప్న ,ఆశా వర్కర్స్ జంగం సుజాత, మానసవీణ, ఆదిలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ రజిత, శానిటేషన్ %వాఖీూా% లు మహేష్ ఆగమయ్య స్థానిక నాయకులు నర్సింగ్ రావు,జంగం మల్లేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైదేహినగర్ నార్త్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

▶▶ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం ఆరోగ్యాలను కాపాడుకుందాం

▶▶ వైదేహినగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలోని సాయిబాబా మందిరం ఎదురుగా ఖాళీ ప్రాంగణంలో గురువారం వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయిస్థలి వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. వైదేహినగర్ నార్త్ కాలనీలోని చందన హాస్పిటల్ ఎండి చందన సహాయ సహకారాలతో నిర్వహించిన ఈ శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. శిబిరంలో దేవాలయానికి వచ్చిన భక్తులు,జలమండలి సిబ్బంది, పారిశుద్య కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బంది, కాలనీల వాసులు పాల్గొని సద్వినియోగం చేసుకున్నారని ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రాంగణంలో అనేక సార్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. కాలనీల వాసులు, నిత్యం విధి నిర్వహణలో ఉండే పారిశుద్య కార్మికులు, విద్యుత్, జలమండలి సిబ్బందికి ఈ వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పోగుల రాంబాబు తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన చందన ఆసుపత్రి ఎండి చందనకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నాగరాజు, రాజేందర్‌రెడ్డి, వేణుగోపాల్, విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఆల్ ఇండియా క్రిస్టియన్‌ఫెడరేషన్ 28వ వార్షికోత్సవం'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఆల్‌ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్-ఏఐసీఎఫ్ 28 వ వార్షికోత్సవం ను ముషీరాబాద్‌లో నిర్వహించింది. జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో సమాజసేవ, ఫెడరేషన్ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్న వారికి, వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న ప్రతిభావంతులకు అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్‌పార్టీ దళిత క్రిస్టియన్ల సమస్యల సాధనకు అనుకూలంగా ఉందని అన్నారు. క్రిస్టియన్లు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. దళిత క్రైస్తవులకు మతంమారినంత మాత్రాన కులం మారదని ఫెడరేషన్ 28యేళ్ళుగా పోరాటం చేస్తుందని అన్నారు. దళితలకు మత స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ఫెడరేషన్ కృషిచేస్తుందని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ,దీనిపై కేంద్రప్రభుత్వం దృష్టినిల్పాలని కోరారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా 74యేళ్ళుగా ఈ దేశంలో జరుగుతున్న ఈ అన్యాయాన్ని తొలగించి రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరారు.పార్లమెంట్‌లో బిల్లు పెట్టి న్యాయం చేయాలని విజయరాజు పేర్కొన్నారు. ఢిల్లీలో ఈ డిమాండ్‌తో మిలియన్‌మార్చ్ చేస్తామన్నారు.

# నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగులు నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత సిబ్బంది మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమైనవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండలని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ చంద్ర, పాఠశాల ఎచ్.ఎం రాధ పద్మజ ఉపాధ్యాయులు, శానిటేషన్ ఇంచార్జి మనోహర్ రెడ్డి, వైద్య సిబ్బంది ప్రియాంక, సుజీలీల, జ్యోతి, శశిరేఖ, సంతోషి, రాజ్యలక్ష్మి, ఆశాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్, కాయితి నరసింహులు, సంతోష్ బిరాదర్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్మిట్ రూములలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలి

### తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు బార్లు , పబ్ లలో తనిఖీలు చేపట్టడాన్ని తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ స్వాగతించింది. గురువారం హైదరాబాద్, రాష్ట్ర అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ మాట్లాడారు... నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని... అందులో భాగంగా హొటళ్లు , బార్లు , పబ్ లలో ప్రత్యేక టీమ్ లు డ్రైవ్ చేపడుతున్నారని పేర్కొన్నారు. తాము బార్ అండ్ రెస్టారెంట్ లలో ఫుడ్ ట్రేడ్ లైసెన్స్ లతో తగు జాగ్రత్తలు తీసుకొని , ఫుడ్ ను సప్లై చేస్తున్నామని అన్నారు. అయితే వైన్ షాపు లోని పర్మిట్ రూమ్ లలో ఎలాంటి పరిశుభ్రత పాటించకుండా , ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ పర్మిట్ రూమ్ లలో విక్రయిస్తున్న తినుబండారాల శ్యాంపిల్స్ సేకరిస్తే , అవి ఎంత ప్రమాదకరమో అర్థం అవుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని , పర్మిట్ రూమ్ లో కూడా రైడ్స్ నిర్వహించాలని దామోదర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమ్యకృష్ణ , రాజు గౌడ్ , నరసింహా గౌడ్ , వెంకన్న గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , కార్యదర్శులు పల్లె నరసింహా రావు, తిరుపతయ్య గౌడ్, మోహన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడమే మా ధ్యేయం



ఖైరతాబాద్,మేజర్ న్యూస్: జిహెచ్ఎంసిలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ సెర్ప్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బాల్ నర్సింగరావు, నాయకులు ఓం శంకర్ , కులకర్ణి అన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యా లయ%శీ% ఆవరణలో వారు మాట్లాడుతూ.. జిహెచ్ఎంసిలో ఉన్న ఉద్యో గులు ఎన్నో సమస్యలపై విపరీతంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అ న్నారు. నాలుగు నెలల్లో యూనియన్ ఎన్నికలు జరుగుతున్నందున అన్ని సర్కి లలో ఉన్న పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించామని అన్నారు. ఉద్యో గులకు ఎలాంటి సమస్యలు ఉన్న మా యూనియన్ లో తెలిపినట్లైతే వారి సమ స్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు ఈ సమావేశంలో ఉద్యోగులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి 1లక్ష 15 వేల ఎల్ఓసి అందజేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

### ఫ్యాషన్ షోతో ప్రారంభమైన మై గ్లామ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్




సోమాజిగూడ, మేజర్ న్యూస్: ఎప్పటి నుండో హైదరాబాదులోని ఫ్యాషన్ ప్రియులు ఎదురుచూస్తున్న మై గ్లామ్ ఎగ్జిబిషన్ హైదరాబాదులో శుక్రవారం 21 జూన్ నుండి శనివారం 22 జూన్ వరకూ రెండు రోజుల పాటూ నిర్వహించబడుతోంది. ఎంతో నైపుణ్యంతో ఎంపిక చేయబడిన హైదరాబాదు జ్యూయలరీ తయారుదారుల ద్వారా రూపుదిద్దుకొన్న జ్యూయలరీ తో పాటూ జాతీయంగా పేరు గడించిన ప్రముఖ ఫ్యాషన్ హవుస్ లు రూపొందించిన డిజైనర్ వేర్ మరియు సుందరంగా తీర్చిదిద్దబడిన చీరలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించబడి ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులో ఉంటాయనీ నిర్వాహకులు తెలిపారు.

ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే వారి కోసం

సంభ్రమపరిచే జ్యూయలరీ ఎంపిక చేసిన ప్రఖ్యాత జ్యూయలరీ తయారీదార్ల ద్వారా రూపొందించబడిన జ్యూయలరీ మరియు లగ్జరీ ఆభరణాలు డిజైనర్ వేర్ %-% పేరుగడించిన ఫ్యాషన్ డిజైనర్ల ద్వారా రూపొందించబడిన లేటెస్ట్ ఫ్యాషన్ వేర్ వినూత్నంగా రూపొందించబడిన చీరలు %-% మహిళలకు ప్రతి ఒక్క కార్యక్రమానికి సరిపడేలా తీర్చిదిద్దబడిన చీరలు

ఈ ఎగ్జిబిషన్ లో ప్రఖ్యాతి గడించిన ఫ్యాషన్ హవుస్ లైన దేవి పవిత్ర, నిక్కి జ్యూయలర్స్, ఇన్ఫినిట్ స్పార్కల్, లిటిల్ లూమ్ లోర్, ట్రెడిషనల్ టెంప్టేషన్, పియాంషీ కలెక్షన్ కలకత్తా, వస్త్రం లు పాల్గొంటున్నాయనీ వెల్లడించారు.

మహిళలకు ఎంతో ఆసక్తి కలిగించే ఈ ఎగ్జిబిషన్ నేటి సాయంత్రం పేరెన్నిక గలిగిన మాడల్స్ ద్వారా నిర్వహించబడిన ఫ్యాషన్ షో తో ప్రారంభమైంది. ఈ ఫ్యాషన్ షో ద్వారా ఎగ్జిబిషన్ లో ప్రదర్శించబడే ఫ్యాషన్ వేర్, జ్యూయలరీ లను మాడల్స్ చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు మిస్ సుచరిత మరియు మనోజ్ పట్వర్ధన్ లు మాట్లాడుతూ బంజారాహిల్స్ లోని సిటీ సెంట్రల్ మాల్ ప్రక్క లేన్ లేదా తాజ్ కృష్ణా హొటల్ కు ఎదురు లేన్ లోని లేబల్స్ పాప్ అప్ స్పేస్ లో నిర్వహించబడుతున్న ఈ ప్రదర్శనను సందర్శించి ప్రదర్శితమవుతున్న ఫ్యాషన్ వేర్, జ్యూయలరీ ను స్వయంగా ఆస్వాదించవచ్చున్నారు. దేశ వ్యాప్తంగా ఎంతో పేరు గడించిన ఫ్యాషన్ లేబల్స్ పాల్గొంటున్న ఈ రెండు రోజుల ఎగ్జిబిషన్ లో అన్ని రకములై సామాజిక కార్యక్రమాలకు నప్పే లగ్జరీ మరియు స్టైల్ తో కూడిన ఫ్యాషన్ ను కొనుగోలు చేసే అవకాశాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర మంత్రుల సమక్షంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

### విజయారెడ్డి ఆధ్వర్యంలో రాజ్ భవన్ రోడ్ గవర్నమెంట్ హై స్కూల్‌లో కార్యక్రమం





హైదరాబాద్, మేజర్ న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్ భవన్ రోడ్ గవర్నమెంట్ హై స్కూల్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్చార్జ్ పి విజయ రెడ్డి ఆద్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ లతో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యా దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

### ఈనెల 25న తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి-చామకూర రాజు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "విద్యా దీక్ష" కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్, ఎల్ బి నగర్, మన్సురాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద ఆవిష్కరించారు. విద్యా దీక్ష జూన్ 25 మంగళవారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎల్బీనగర్ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా ఒకరోజు దీక్ష కార్యక్రమం నిర్వహించ తలబెట్టారు. కాబట్టి మేధావులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ విద్యా దీక్ష కార్యక్రమంలో పాల్గొని విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన గుణాత్మకమైన మార్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె.వి గౌడ్, నవభారత్ నిర్మాణ సేవా పార్టీ నాయకులు కొండల్ గౌడ్, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఘోర శ్యాంసుందర్, పూలే యువజన సంఘం అధ్యక్షులు మేడిగా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 'డా.భూక్య శ్వేత' కు 'ఏకా'పద్మ పురస్కారం ప్రదానం



ముషీరాబాద్, మేజర్ న్యూస్ : ఆన్‌కాలజీ స్పెష లిస్టు డాక్టర్.భుక్య శ్వేతకు ఏకాపద్మ స్మారక పుర స్కారాన్ని ప్రదానం చే సారు. ఈ కార్యక్ర మాన్ని శ్రీకిరణ్ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు లంకా వెంకట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి భాను ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. ఐపీఎస్ రిటైర్డ్ ఎం.జగన్‌మోహన్‌రెడ్డి, పొత్తూరి పవన్‌కుమార్, బైసదేవదాసు (నేటినిజం), డా.పీఎస్ దత్తాత్రేయ, పొత్తూరి జయలక్ష్మి (సాహితీ కిరణం), ఏకానాగరాజు రామమోహన్‌రావు,ఏకా వెంకట సంవర్ధిని అతిథులుగా హాజరయ్యారు. లంకా వెంకట సుబ్రహ్మణ్యం కవిగా స్నేహం పై పలు కవితలు రాయడమే గాక నగరంలోని ఎందరో కవుల ప్రతిభను గుర్తించి వెలుగులోకి తీసుకురావడం, సత్కరించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. సమాజసేవ, సాహిత్యాభిరుచి లంకావెంకట సుబ్రహ్మణ్యం అభిరుచి, దైవ అనుగ్రహమని ప్రశంసించారు.

# పార్టీలు మారే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలా?

- ఉద్యమకారులను అణిచివేసి ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేశారు
- అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా అంటారు
- మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్‌ను కలుస్తానంటారు
- తిరిగి టిడిపిలోకి వెళ్తారా మిత్రపక్షమైన బిజెపిలోకి వెళ్తారా
- ప్రజలకు బహిర్గతం చేయాలి
- అభివృద్ధి ఎక్కడ ఆగిందో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బహిర్గతం చేయాలి
- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించిన నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది అప్పటి టిఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ లో చేరిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేస్తూ ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేస్తూ నిజం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అధికారులతో క్యాంప్ కార్యాలయంలో రివ్యూ చేసి అధికారులను బెదిరించే విధంగా (బ్లాక్ మెయిల్) వ్యవహరించడం సరికాదన్నారు. రివ్యూ మీటింగ్ ని నిర్వహిస్తే జోనల్ కార్యాలయంలో గతంలో నిర్వహించలేదా అసలు క్యాంప్ కార్యాలయం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రివ్యూ మీటింగ్స్ పూర్తయిన తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి కోసం తనకంటే చిన్నవాడైన సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్ ను సైతం కలుస్తానని ప్రకటించారు. అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి మూడు నెలలుగా కుంటుబడిపోయిందని మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నెల రోజులకు పైగా ప్రభుత్వ నిధులు కేటాయింపులు జరుపకూడదనే విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీలు మారిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిజెపిలో చేరుతారా ఆయనకు రాజకీయ బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీలో చేరుతారా అనే అనుమానాలు ప్రజలకు ఉన్నాయని ఆ విషయాన్ని బహిర్గతం చేయాలని శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులను పిలిపించుకొని ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధిపై తన ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

# షావోమీ 14 సీవీ మరో కొత్త 5జీ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసిన సినీనటి వర్షిణి








సిటీ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న సంస్థ సెల్ బే గురువారం తమ గచ్చిబౌలి షో రూమ్ లో షావోమీ సరికొత్త 5జీ హ్యాండ్సెట్ షావోమీ 14 సీవీ' ను టాలీవుడ్ నటి యాంకర్ వర్షిణి చేతులమీదుగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నటి వర్షిణి మాట్లాడుతూ (తెలంగాణలో అత్యంత నమకమైన సంస్థ సెల్ బే వారి షోరూమ్ లో షావోమీ 14 సీవీ'లాంచ్ చెయ్యడం చాల సంతోషంగా ఉందీ అన్నారు. ఉత్తమమైన ప్రొడక్ట్స్, సర్వీసెస్ అందిస్తున్న సెల్ బే మేనేజ్మెట్ కు శుభాకాంక్షలు ,అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సెల్ బే ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ సోమా నాగరాజు మాట్లాడుతూ ,తమ సంస్థ సెల్ బే ఎల్లప్పుడూ తమ కస్టమర్స్ కు సరికొత్త ప్రొడక్ట్స్ అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు 'షావోమీ 14 సీవీ' లాంచ్ చేశామన్నారు . కార్యక్రమం లో పాల్గొన్న కునాల్ అగర్వాల్ (సీనియర్ డైరెక్టర్, సేల్స్ షియోమీ ఇండియా డిప్యూటీ హెడ్),మల్లికార్జున రావు (డైరెక్టర్ ఛానల్ సేల్స్, షియోమి ఇండియా), మిస్టర్ సాజు రత్నం (హెడ్ ఆర్గనైజ్డ్ ట్రేడ్ ఛానల్, షియోమీ ఇండియా), మిస్టర్ సయ్యద్ అన్వర్, జోనల్ హెడ్( ఏపీ,తెలంగాణ) షావోమీ ఇండియా, మొహమ్మద్ ఇఫ్తేకర్(ఆర్గనైజ్డ్ ట్రేడ్ కోసం నేషనల్ రిటైల్ మార్కెటింగ్ మేనేజర్) లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సెల్ బే సిబ్బంది పాల్గొని సందడి చేశారు.

# మలబార్‌లో మగువల మనసు దోచే ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో ప్రారంభం





**ఈనెల 20 నుంచి 23 వరకు ప్రదర్శన**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను "ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో " పేరిట హిమాయత్ నగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఈనెల 20 నుంచి 23 వరకు నిర్వహిస్తుంది. గురువారం ప్రముఖ మోడల్స్ , వినియోగదారుల చేత ఆభరణాల ప్రదర్శన ను షో రూమ్ వారు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో అంతులేని ఆకర్షణతో మగువల మనసు దోచే విధంగా కళాత్మక ధోరణిలో ఆకట్టుకున్నాయి. వీరి వద్ద మైన్ పేరుతో వజ్రాభరణాలు, ఏరా పేరుతో అన్కట్ డైమండ్ జ్యువలరీ, జాతి రత్నాభరణాలు కలిగిన ప్రేష్యా, హస్తకళ నైపుణ్యంతో తయారైన ఎత్నిక్స్ ఆభరణాలు, పిల్లల కోసం స్టార్ లెట్ ఆభరణాలు, మధ్య వయస్సు వారికోసం జోల్ ఆభరణాలు, భారతీయ ప్రాచీన సాంప్రదాయం ఉట్టిపడేలా డివైన్ ఆభరణాలు మలబార్ షో రూమ్ లో అందుబాటులో ఉన్నాయి.ఈ ఆభరణాలన్నీ జాతీయ అంతర్జాతీయ సంస్థలచే ధృవీకరించబడి ఉన్నాయి. 28 దశల్లో నాణ్యత పరీక్షలను పూర్తిచేసి అత్యుత్తమ నాణ్యత గల వజ్రాభరణాలను అందిస్తుంది. కొన్న ఆభరణాలపై జీవితకాల నిర్వహణ, ఏడాది పాటు ఉచిత భీమా, మరియు బై బ్యాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తుంది.. కనుక వినియోగదారులు శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ లో ఆభరణాలను కొని ఆనందంగా ఉండవచ్చునని వారు తెలిపారు. కేరళ రాష్ట్రంలో 1993 వ సంవత్సరములో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ షో రూమ్ నేటికీ ప్రపంచవ్యాప్తంగా 350 కు పైగా షో రూమ్లు 14 హోల్సేల్ యూనిటను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో ఆరో స్థానంలో నిలిచింది. డెలాయి ట్ వారి గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది. ఈనెల 20 నుంచి హిమాయత్ నగర్ మలబార్ గోల్డ్ మరియు డైమండ్ షో రూమ్ లో జరిగే ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో లో వినియోగదారులు శ్రేయోభిలాషులు పాల్గొనాలని కొరారు. తమకు నచ్చిన ఆభరణాలను సొంతం చేసుకోని తమ నుంచి గొప్ప నమ్మకాన్ని సొంతం చేసుకోవాలని షోరూమ్ మేనేజర్ , ఇతర నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# కేరళ బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ జి. శశిధరన్‌తో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డా వకుళాభరణం భేటీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ బీసీ కమిషన్ మిక్కిలి క్రియాశీలంగా పని చేస్తుందని, ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడంలో ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, సభ్యుల కృషికి కితాబు ఇచ్చారు కేరళ బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శశిధరన్ గురువారం నాడు తిరువనంతపురం, వెల్లాయంబలం కౌడియార్, అయ్యన్ కలి భవన్ లో గల కేరళ బీసీ కమిషన్ కార్యాలయంలో డా%××% వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మర్యాదపూర్వకంగా జస్టిస్ శశిధరన్ ను కలిశారు. ఈ సందర్భంగా కేరళ ఛైర్మన్, డా%××% వకుళాభరణం ను శాలువాతో సన్మానించారు, ఆ రాష్ట్ర కమిషన్ పలు నివేదికల ప్రతులను అందజేశారు. వారిరువురు సుమారు 2 గంటల పాటు సమావేశమయ్యారు. ఈ భేటీ లో అక్కడి కమిషన్ సభ్యుడు డా%××% ఎ. వి. జార్జ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ సంక్షేమ పథకాలు, విధులు, నిధుల గురించి డా%××% వకుళాభరణం వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల శాతంను స్థిరీకరించడానికి డెడికేటెడ్ కమిషన్ గా తాము చేస్తున్న పనిని ఆయనకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా త్వరలో చేపట్టబోయే సామాజిక, ఆర్థిక కుల సర్వే అంశంపై సుదీర్ఘంగా చర్చించు కున్నారు. తెలంగాణ లో ఎక్కడా లేని విధంగా పథకాలు కొనసాగుతుండడం పట్ల కేరళ ఛైర్మన్ అభినందించారు. ఈ నేపథ్యంగా తెలంగాణ బీసీ కమిషన్ల నివేదికలు, వివిధ పథకాల ప్రభుత్వ ఉత్తర్వులు , ప్రస్తుత బీసీ కమిషన్ కార్యాచరణ ప్రణాళిక మున్నగునవి డా%××% వకుళాభరణం, కేరళ ఛైర్మన్ కు అందజేశారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంపూర్ణ సహకారం వల్లనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా చేపట్టగల్గుతున్నట్లు డా%××% వకుళాభరణం, శశిధరన్ దృష్టికి తెచ్చారు.

# యోగాతో మానవునికి సంపూర్ణ ఆరోగ్యం

## 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రత్యేకం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : పూర్వకాలంలో మానవులు ప్రకృతి పరంగా లభించే ఆహారం పదార్ధలను తినడం, శ్రమించి పని చెయ్యడం, వల్ల శారీరకంగా, మానసికంగా ఆనందంగా బ్రతికేశారు.. వ్యవసాయం ప్రధానవృత్తి గా జీవిస్తూ పంటపోలాల్లో ఎరువులుగా పశువుల పేడ, ప్రకృతి పరంగా లభించే ఆకులు, ఆలములు వేసి పండించేవారు. మనిషి పెరుగుతున్నకొలది నూతన వ్యవసాయ పద్ధతులల్లో అధిక దిగుబడే లక్ష్యంగా, రకరకాల రసాయన ఎరువులు వాడుతూ పండిస్తున్న ఆహారం పదార్థాలను తినడం వల్ల మనిషి అనేక రోగాలభారిన పడి క్రుంగి కృషించి పోతున్నాడు. ఎటు చూసిన కల్తీ, కల్తీ లేని వ్యాపారం లేదంటే అతిషయోక్తి కాదు. ఎలాంటి రోగభాధలు లేకుండా మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే కల్తీ లేని, సేంద్రియ ఎరువులద్వారా పండించిన ఆహారం పదార్ధలను మాత్రమే తీసుకోవాలి. రోజంతా ఆఫీస్ లల్లో కూర్చొని పనిచేస్తూ, మానసిక ఒత్తిడులకు లోనవుతూ ఏమాత్రం ప్రశాంతత లేని జీవితాన్ని గడుపుతున్న ఈ యాంత్రిక జీవితంలో ఒత్తిదులను ఎదురుకుంటూ ప్రశాంతంగా జీవితం గడపాలంటే రోజూ ఒక గంట కేటాయించుకొని ఉదయమే లేచి కాళకృత్యాలు తీర్చుకొని యోగా చెయ్యడం వల్ల మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుంది., శారీరకంగా అన్ని అవయవాలు చక్కగా పనిచేస్తాయి. యోగాలో అనేక రకాల ఆసనాలు శరీరం లోని ఒక్కొక్క అవయవానికి కదలికలనిస్తూ సరైన రీతిలో లో రక్త ప్రసారణ జరిగేవిధంగా తోడ్పాడతాయి. జిర్ణశక్తి ని పెంచు చుతాయ్. రోగానిరోధక శక్తి పెరుగుతుంది. మెదడు చురుకుగా పని చేస్తుంది. యోగ అనేది అనాదిగా మానవ జీవితంలో భాగంగా ఉండాలి అని ఋషులు,ఆచరించి మనకు అంకితం చేసిన విద్య. యోగ మన దైనందిన జీవితం లో ఒక బాగమై పోవాలనే తపనతో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు.యోగా అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవడానికి ముందు సెప్టెంబర్ 27,2011 న యు. ఎన్. అసెంబ్లీ లో మోదీ తనప్రసంగంలో యోగాను ప్రపంచవ్యాప్తంగా జరుకొనేందుకు చేసినా సూచనలను 177దేశాలు ఆమోధించి జూన్ 21,215 ను మొదటి అంతర్జాతియ్య దినోత్సవంగా జరుపకోవడం జరిగింది. యోగా అనేది ప్రపంచానికి భారత దేశం యొక్క పురాతన సాంప్రదాయ బహుమతి. ఇది మనస్సు, శరీరం,ఐకమత్యం ఆలోచన, చర్య, నిగ్రహం నెరవేర్పు మనిషి, ప్రకృతి మధ్య సామార్థ్యం ఆరోగ్యానికి సమగ్ర విధానం. శ్రేయస్సు అనేది వ్యాయామం గూర్చి కాదు, మనిషి జీవన శైలిని మార్చడం ద్వారా మనిషిలోని ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడం ద్వారా అంతర్జాతీయ దినోత్సవాన్ని స్వీకరించడానికి ఇది దోహద పడుతుంది.10, అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నేడు నిజామ్ కళాశాల మైదాణం గుంఫౌంఢ్రి లో తెల్లవారు జామున 5 గంటల 30 నిమిషాలకు యోగా దినోత్సవం లో పాల్గొనేందుకు బొగ్గు మరియు ఘనుల శాఖ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లు హాజరు కానున్నందున వ్వార్డు బీజేపీ నాయకులు అందరు హాజరు కావాలని, ఈ కార్యక్రమం యోగా శిక్షకురాలు బీజేపీ నాయకురాలు అనంతలాక్షిమి నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా యోగా చెయ్యండి -సంపూర్ణ ఆరోగ్యం తో జీవించండి.

# అందానికి ఆరోగ్యానికి యోగ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: నేటి పోటీ ప్రపంచంతో పరుగులు పెడుతూ యాంత్రిక జీవనం సాగిస్తూ మానవులు ఆరోగ్యం గురించి పట్టించుకోవటం లేదు. ముఖ్యంగా నేటి విద్యార్థులు ,యువత ,ఉద్యోగులు. చదువు ,పనిలోని ఒత్తిడితో ,ఆశలు ఆశయాలను సాధించే ప్రయత్నంలో చాలా మానసిక అశాంతికి లోనవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే ప్రకారం నేడు లక్షల మంది డిప్రెషన్ ,ఆంగ్జైటీ లాంటి మానసిక వ్యాధులతో సతమతమవుతున్నారు. దీనికి కారణం ఒత్తిడి .వయసుతో నిమిత్తం లేకుండా ఈ ఒత్తిడి వలన బీపీ ,షుగర్ ,గుండె సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారు .

పాఠశాలలకు ,ఉద్యోగాలకు గంటల తరబడి ప్రయాణాలు చేయటం వలన వెన్నెముక సంబంధ వ్యాధులు ,ఎముకలకు ,కీళ్ళకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి .శారీరక కదలికలు లేకుండా నిరంతరం కంప్యూటర్ల ముందు కూర్చొని చేసే ఉద్యోగాల వల్ల స్థూలకాయం వంటి సమస్యలు ,వృత్తిరీత్యా ఆలస్యంగా నిద్రపోయి సూర్యోదయం తర్వాత మేలుకోవటం వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయి .ముఖ్యంగా ఆహారపు అలవాట్లు ,కాలుష్య వాతావరణం వలన ,అనేక కారణాలవల్ల హార్మోన్ల మార్పులు ,సంతానలేమి ప్రధాన సమస్యలు అయ్యాయి. ఒత్తిడి ,ఆశయ సాధనలో విఫలం అవడం ,విచ్చలవిడి ప్రవర్తన వలన యువత వ్యసనాలకు బానిసలు అవుతున్నారు. అత్యంత ప్రధానమైనది నేటి కాలంలో పిల్లల పెంపకం అనేది తల్లిదండ్రులకు అగ్నిపరీక్షగా మారినది. పై అన్ని సమస్యలకు యోగ చక్కని పరిష్కార మార్గం అని పరిశోధనలలో తేలినది.

యమ , నియమ ,ఆసన, ప్రాణాయామ ,ప్రత్యాహార ,ధారణ ,ధ్యాన ,సమాధి అనే ఎనిమిది అంగాలతో కూడిన యోగాను అష్టాంగ యోగా అంటారు. అహింస ,సత్యం ,దొంగతనం చేయకుండుట, పరస్త్రీల పట్ల మాతృభావన కలిగి ఉండుట ఇవి 'యమ' అనే యోగ ద్వారా సాధ్యపడేవి . శుచి,సంతోషం, స్వాధ్యాయం ( సేల్ఫ్ ఎడ్యుకేషన్ )మొదలైనవి 'నియమ' అనే యోగ వలన అలవాడే లక్షణాలు. చిన్ననాటి నుండి యమ ,నియమ అనే యోగాభ్యాసం వలన ముఖ్యంగా విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ప్రయోజకులవుతారు. పలు విధాలైన శారీరక రుగ్మతలను ఆసనాల ద్వారా తొలగించుకోవచ్చు .ఉదాహరణకు బాలాసన ,సుఖాసనం,శవాసనాల ద్వారా బీపీని అరికట్టవచ్చు.



వక్రాసన, హలాసన,అర్ధ మత్స్యేంద్రాసనాల ద్వారా డయాబెటిస్ ను అదుపులో ఉంచవచ్చు .భుజంగాసనం ,సేతుబంధాసన, ఉష్ట్రాసనాల ద్వారా కపాలభాతి ,ఉజ్జాయి ప్రాణాయామాల ద్వారా హార్మోనల్ ఇన్బాలన్సు తొలగించవచ్చు. త్రికోణాసన ,సేతుబంధాసన, భుజంగాసనాల ద్వారా వెన్నెముక సంబంధ వ్యాధులను రూపుమాపవచ్చు .నావాసన, ధనురాసన,త్రికోణాసనాల ద్వారా కపాలభాతి,బస్త్రిక ప్రాణాయామాల ద్వారా స్థూలకాయం అదుపు చేయవచ్చు. పశ్చిమఉత్థానాసన, ధనురాసన, అపానాసన, పవనముక్తాసన ,హలాసనాల ద్వారా ప్రాణాయామం ద్వారా గ్యాస్ట్రిక్ సమస్యలను నిర్మూలించవచ్చు.

పాదహస్తాసన, బద్ధకోణాసన, సేతుబంధాసన ,సూర్య నమస్కారాలు ప్రాణాయామాలు సంతానోత్పత్తికి చక్కని మార్గాలు. శ్వాసను అదుపు చేయడాన్ని ప్రాణాయామం అంటారు. ఎక్కువసార్లు ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా కుక్క 12 సంవత్సరాల వరకు మాత్రమే జీవిస్తుంది. సాధారణ ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా అనగా నిమిషానికి 12 నుండి 20 సార్లు ఈ ప్రక్రియ జరగటం ద్వారా మనిషి వంద సంవత్సరాల వరకు జీవించగలుగుతాడు అదే తాబేలు నిమిషానికి నాలుగు సార్లు మాత్రమే శ్వాసను తీసుకొని వదులుతుంది కాబట్టి 200 సంవత్సరాల వరకు జీవిస్తుంది. ప్రాణాయామం చేయటం ద్వారా మన ఊపిరితిత్తుల సామర్థ్యం చాలా రెట్లు పెరుగుతుంది. సాధారణంగా మనిషి 50 శాతం వరకే ఊపిరితిత్తులను వినియోగించుకుంటాడు . ప్రాణాయామం వలన ఊపిరితిత్తులలోని లోబ్స్ అన్ని తెరచుకొని 100% శక్తివంతంగా పనిచేస్తాయి. కాబట్టి ప్రాణాయామం ద్వారా చక్కని ఆరోగ్యమే కాదు ఆయుష్షు కూడా పెరుగుతుంది .అందుకే మన ఋషులు ప్రాణాయామంతో కూడిన తపస్సు చేయటం వలన వందల సంవత్సరాలు జీవించగలిగారని తెలుస్తుంది. ప్రత్యాహారం అనే యోగ సాధన ద్వారా ఇంద్రియ నిగ్రహాన్ని పొంది వ్యసనాల బారిన పడకుండా ఉండవచ్చు. ధారణ , ధ్యాన అనే యోగ సాధన ద్వారా మానసిక బలాన్ని ,బుద్ధి కుశలతను ,ఏకాగ్రతను పెంచుకోవచ్చు. అందంగా ఉండాలని అందరూ కోరుకుంటారు .సర్వాంగాసనం, శీర్షాసనాల ద్వారా ముఖం తల భాగాలకు చక్కగా రక్తప్రసరణ జరిగి ముడతలు లేని ముఖ సౌందర్యం ,చక్కని కురులతో అందంగా ఉండవచ్చు. ఆనందంగా ఉండాలని కూడా అందరూ ఆరాటపడుతుంటారు .ఆనందమయ జీవితాన్ని గడపడానికి యోగ చక్కని మార్గదర్శకం. అష్టాంగ యోగ ద్వారా ఆనందం మన సొంతం. ఆనంద బాలసనం ,నటరాజాసనం వంటివి మన మెదడులో ఉత్పత్తి అయ్యే ఆనందకారకాలైన డోపమైన్ సరోటోనిన్ లాంటి కెమికల్స్ను విడుదల చేస్తాయి .అన్ని సమస్యలకు మన మనసే ప్రధాన కారణం. యోగా మన మనసును క్రమబద్ధీకరించి ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. కావున ప్రతి ఒక్కరూ చక్కని గురువు సమక్షంలో యోగాభ్యాసం చేయండి అష్టాంగయోగాభ్యాసం వలన అందాన్ని, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, ఆయుష్షును మీ సొంతం చేసుకోండి.



**రామకకళ్యాణి**
యోగ ఇన్స్ట్రక్టర్. ఎమ్ ఏ తెలుగు... ఎమ్ ఏ సంస్కృత్
ఫోన్: 9440038099

# కొత్త ఎత్తులను జయించిన నలుగురు తెలంగాణా యువ అధిరోహకులు



హైదరాబాద్: మేజర్ న్యూస్: ప్రముఖ పర్వతారోహకుడు సత్యరూప్ సిద్ధాంతా, రాంచీకి చెందిన %×%3 ఫౌండేషన్ నేతృత్వంలోని మార్గదర్శక అడ్వెంచర్ కంపెనీ విజేతలు, అచీవర్స్ నాలుగు రోజుల యువ యాత్రను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించడం ఆనందంగా ఉంది. ఈ యాత్రలో తెలంగాణకు చెందిన నలుగురు ధైర్యవంతులైన యువ సాహసికులు ఉల్లాసకరమైన ప్రయాణాన్ని ప్రారంభించారు, అధిక ఎత్తులో ఉన్న యాత్రలలో యువత ప్రమేయం కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పారు. ఈ యాత్రలో నలుగురు ప్రతిభావంతులైన మరియు దృఢమైన యువ అన్వేషకులు ఉన్నారు. తెలంగాణకు చెందిన లట్టుపల్లి లలిత్యా రెడ్డి, షామిన్ రమేష్ క్యాతం, లట్టుపల్లి శ్రీహన్ రెడ్డి, గోలీ ప్రీతం, , ముంబైకి చెందిన జాన్వీ మంత్రి, ,రియా శ్రీధర్ 11-16 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. సత్యరూప్ సిద్ధాంతా, అతని బృందం అందించిన సమగ్ర భద్రతా చర్యలు మరియు నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా ఈ యువకులు సాహసయాత్ర యొక్క సవాళ్లను ఎదుర్కోవడంలో అద్భుతమైన ధైర్యం, స్థితిస్థాపకతను ప్రదర్శించారు. భద్రత యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించడానికి, హెలికాప్టర్ తరలింపు సేవలతో సహా సమగ్ర బీమా కవరేజ్ ఏర్పాటు చేయబడింది. యాత్ర బృందం వారి స్వంత ఆక్సిజన్ సరఫరాలను తీసుకువెళ్లింది మరియు ప్రయాణంలో ఏదైనా వైద్య అవసరాలను తీర్చడానికి ఒక వైద్యుడిని కాల్ చేసింది. ఈ చర్యలు దానిలో పాల్గొనేవారి భద్రత మరియు శ్రేయస్సు పట్ల కంపెనీ యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. దార్శనిక వ్యవస్థాపకుడు సత్యరూప్ సిద్ధాంత, యువ అన్వేషకులపై తన గర్వాన్ని వ్యక్తం చేశారు: "యువ మనస్సులలో సాహసోపేత స్ఫూర్తిని పెంపొందించాలని మేము నమ్ముతున్నాము. ఈ యాత్ర మా యువత యొక్క సామర్థ్యానికి మరియు సంకల్పానికి సరైన ఉదాహరణ. లట్టుపల్లి లలిత్య రెడ్డి, షామిన్ రమేష్ క్యాతం , లట్టుపల్లి శ్రీహన్ రెడ్డి, గోలి ప్రీతమ్ అసాధారణమైన గ్రిట్ మరియు అభిరుచిని కనబరిచారు.

# యూకే జ్యోతిష్య శాస్త్ర సదస్సుకు డాక్టర్ వేణుగోపాలరావు వీరమనేనికి ఆహ్వానం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆస్ట్రోలాజికల్ అసోసియేషన్ (యూకే) ఆధ్వర్యంలో యూకేలోని బర్మింగ్‌హామ్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక 56వ వార్షిక జ్యోతిష్య శాస్త్ర సంఘం సదస్సులో భారతీయ జ్యోతిష్యంపై ఉపన్యాసం ఇవ్వడానికి ప్రముఖ జ్యోతిష్య, వాస్తు పండితులు డాక్టర్ వేణుగోపాలరావు వీరమేనని ని ఆహ్వానించారు. ఈ సదస్సు ఆగస్టులో జరగనుంది. ప్రపంచంలోని 120 పైగా దేశాల నుంచి 300 మంది ప్రముఖ జ్యోతిష్యులు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. 1969 నుంచి ఈ సదస్సులు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ సదస్సులో అనేక అధునాతన అంశాలపై చర్చించనున్నారు. ఔషధం, వాస్తుశిల్పం, వాతావరణం, ఆర్థిక మార్కెట్‌పై ప్రభావం చూపే సూర్యుని క్షీణత ఉంటాయి. భూకంపాలలో కీలక పాత్ర పోషించే చంద్రుని క్షీణత, గ్రహశకలాల అన్‌టాప్డ్, జ్యోతిషశాస్త్ర అభ్యాసం, ఔచిత్యం, చార్ట్‌లు, వ్యక్తుల జీవితాలపై జ్యోతిష్యుల ప్రాముఖ్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

డాక్టర్ వీఆర్ వీరమనేని గురించి డాక్టర్ వేణుగోపాలరావు వీరమనేని కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేసిన ఫార్మా సైంటిస్ట్. జ్యోతిష్యంపై చాలా ఆసక్తిని కలిగి ఉండేవారు. చిన్నతనం నుంచి ఎంతో మక్కువగా అభ్యసించేవారు. పరిశోధనా శాస్త్రవేత్తగా కెరీర్‌కు సమాంతరంగా..జ్యోతిష్యం, వాస్తుపై అధ్యయనం, విస్తృత పరిశోధనలు నిర్వహించారు. ఈ విధంగా రెండింటిపైనా పట్టు సాధించారు. ఈ కృషి ఆయన మరో రెండు పీహెచ్‌డీలు సంపాదించడానికి మార్గనిర్దేశం చేసింది. ఒకటి జ్యోతిష్య శాస్త్రంలో, మరొకటి వాస్తు శాస్త్రంలో.. ఒక వ్యక్తి మూడు డాక్టరేట్‌లను కలిగి ఉన్న అరుదైన ఘనతను కూడా సాధించారు. ఈ రెండు శాస్త్రాలను అభ్యసించడంలో ఆయన అవలంబించే శాస్త్రీయ విధానం ప్రజాదరణ పొందింది. సమాజంలోని అన్ని స్థాయిల నుంచి అనేక మంది పోషకులను సంపాదించింది. ఇది ఆయన పూర్తి సమయం జ్యోతిష్యం, వాస్తు కోసం కేటాయించడానికి దారితీసింది. డాక్టర్ వీరమనేని 50కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు, బిరుదులు పొందారు. జ్యోతిష్య సంఘం గురించి జ్యోతిష్య సంఘం గత ఆరు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్యోతిష్కులను ఒకచోట చేర్చి జ్యోతిష్యాన్ని అందిస్తుంది. అసోసియేషన్ జ్యోతిష్యాన్ని ప్రచారం చేయడానికి విస్తృతంగా కృషి చేస్తుంది. ది ఆస్ట్రోలాజికల్ అసోసియేషన్ హోస్ట్ చేసే వార్షిక కాన్ఫరెన్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్యోతిష్య శాస్త్రానికి చెందిన అనేక శాఖల నిపుణులను ఒకచోట చేర్చుతుంది. ఈ వేదిక జ్యోతిష్కులకు, ప్రారంభకులకు లేదా నిపుణులకు, పనిని పంచుకోవడానికి, నైపుణ్యాన్ని విస్తరించడానికి ఒక ప్రత్యేక అవకాశంగా ఉపయోగపడుతుంది.

# నులి పురుగులతో బాల్యాన్ని నలిగిపోనివ్వకండి

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సెయింట్ జోసెఫ్ స్కూల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ హాజరై మాట్లాడారు... పిల్లలలో నులి పురుగులు ప్రధానంగా వారి ఎదుగుదలను ప్రభావితం చేస్తాయని అన్నారు. ప్రధానంగా చిన్నారులు చేతులను శుభ్రపరచుకోకపోవడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. వారి దేహంలో ఇవి పెరుగుతూ తిన్న పోషకాలను హరించి వేస్తాయన్నారు. రక్తహీనత ప్రధాన కారణంగా కనిపిస్తుందన్నారు. కనుక తల్లిదండ్రులు పిల్లల విషయంలో పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం



లో వైద్యులు, ఉపాధ్యాయులు చెప్పేటువంటి ఆరోగ్య సూత్రాలను విద్యార్థులు తప్పక పాటించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా మందులను కార్పొరేటర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెబెకా విలియమ్సన్, ప్రైమరీ హెల్త్ నర్స్ యేసులత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్ స్వప్న, స్కూల్ ఇంచార్జ్ వై వి రెడ్డి, నాయకులు మహేష్, జగదీష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃఅమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనంగా లేబర్‌ను పెంచి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, కాంట్రాక్టర్ ఏజెన్సీలు పనులు చూడాలని,అసిస్టెంట్ ఇంజనీర్లు పనులను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. పూర్తి అయిన పనుల బిల్లులు సమర్పించాలని ఆయన చెప్పారు. పాఠశాలల్లో చెత్త,స్క్రాప్‌ను తొలగించి, క్షేత్రస్థాయిలో ఏ.ఈ.లు పనులను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, ప్రత్యేక అధికారులు, ఈ.ఈ.ఈ,ఏ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

★ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు వినతిపత్రం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గురువారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులందరికి జెఏసి పక్షాన రేపు జరగనున్న కేబినె ట్ సమావేశంలో పెన్షనర్ల తరపున గురువారం వినతిపత్రం పంపించారు. తేదీ 1.7.2022, తేదీ 1.1.2023, తేదీ 1.7.2023, తేదీ 1.1.2024, పెండింగ్‌లో ఉన్న నాలుతు విడతలు డిఏ, డిఆర్‌ఎస్ వెంటనే విడుదల చేయాలని, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈహెచ్‌ఎస్ క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్స్ అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ నందు నగదు రహిత చికిత్స ముఖ్యంగా పెన్షనర్లకు అందేటట్లు చూడాలని కోరారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పైన చూపిన సమస్యలతో పాటు అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని మేనిఫెస్టోలో పొందుపరిచిన కాపీలను కూడా మంత్రులకు పంపించారు. రాష్ట్రంలోని 2 లక్షల 8 వేల మంది పెన్షనర్లు ఉన్నారని అందులో 75శాతం పెన్షనర్లు అనేక అనారోగ్య పరిస్థితులలో, ఆర్థిక పరమైన సమస్యలతో శేష జీవితం గడుపుచున్నారని ఈవిషయం వెంటనే ముఖ్యమంత్రి చొరవ తీసుకొని మంత్రి మండలిలో తగిన నిర్ణయం చేస్తారని జెఏసి సెక్రటరీ జనరల్ టి. శుభకరరావు, చైర్మన్ కె. లక్ష్మయ్యలు కోరారు.

## ఆరోగ్యమే మహాభాగ్యంః ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

▶▶ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే ▶▶ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను తినిపించిన ఎమ్మెల్యే ▶▶ విద్యార్థులకు బుక్స్, దుస్తులు పంపిణి చేసిన ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటి ▶▶ నులి పురుగులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలిః జిల్లా వైద్యా,ఆరోగ్య అధికారి వైద్యులు రఘునాథ్ స్వామి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఆరోగ్యమే మహభాగ్యమని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని జవహర్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల్లో గురువారం జిల్లా వైద్యా,ఆరోగ్య అధికారి వైద్యులు రఘునాథ్ స్వామి , మేయర్ దొంతగాని శాంతి కోటే ష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, జవహర్‌నగర్ వైద్యురాలు సుష్మ, కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డిలతో కలిసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పుస్తకాలు, పెన్నులు, యునిఫాంలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులందరు ఆరోగ్యంగా ఉండాలటే ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలన్నారు. జిల్లా వైద్యా,ఆరోగ్య అధికారి వైద్యులు రఘునాథ్ స్వామి మాట్లాడుతూ.. పిల్లలో ఎదుగుదలకు అవరోధంగా ఉండే నులి పురుగులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులకు నులిపురుగులపై అవగహన కల్పిస్తున్నామని, 19 సంవత్సరాలలోపు చిన్నారులందరికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో, పాఠశాలల్లోని విద్యార్థులందరకి మాత్రలను అందిస్తున్నామని తెలిపారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాను నులి పురుగుల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కిసర డివిజన్ వైద్యులు నారయణరావు , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని వైద్యులు ఎం సరస్వతి, ప్రోగ్రాం అధికారులు వైద్యులు సుధ, కౌషిక్, వైద్యాధికారి షౌకత్ ఆలీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ వార్డు సభ్యులు బండకింది ప్రసాద్‌గౌడ్, కార్పోరేటర్‌లు గండి రాంచందర్, మునిగాల సతీష్‌కుమార్, జమాల్‌పూర్ నవీన్, పల్లపు రవి, కోఆప్షన్ సభ్యులు శోభారెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిన్నోజు సుధాకర్‌చారి, కోనేరు భాస్కర్, యూత్ అధ్యక్షులు మేకల బార్గవరాం, సీనియర్ నాయకులు సిద్దులుముదిరాజ్, ఆలూరి రాజశేఖర్, జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, గుండ్రాతి కృష్ణగౌడ్, తదితరులు పాల్గోన్నారు.

## నులి పురుగుల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రతీ ఒక్కరూ నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ విలేజ్ లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులు తమ ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతే కాకుండా సంవత్సరం వయస్సు నుంచి 19సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ నులి పురుగుల నివారణ మాత్రలను తమ ఉపాధ్యాయులను అడిగి తీసుకుని, వేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రంగా ఉండడం అలవరచుకోవాలని, భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. నులి పురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపంతో, రక్త హీనత తో అలసటగా ఉండడం, శారీరక మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారన్నారు. వాటి నివారణకు గాను ప్రతి ఆర్నెల్లకోసారి నులి పురుగుల నివారణకు మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భాస్కర్ యాదవ్,, శ్రీనివాస్ యాదవ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందర్, సిహెచ్ఓ చిలివేరి స్వామి, హెచ్ ఈ బలరాం, సబ్ యూనిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, శివ కుమార్, కరుణ, గోపాల్, చంద్ర ప్రకాష్ రెడ్డి, బలరాం, మహేందర్ రెడ్డి మరియు కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఆశ వర్కర్ లు విద్యార్థులు పాల్గొన్నారు.



## వనస్థలిపురం హుడా పార్క్‌లో యోగా దినోత్సవ వేడుకలు

▶▶ హాజరైన తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రతినిధి బ్రిజ్‌భూషణ్ ▶▶ యోగా గురువు అల్లాడి పరమేశ్వర్‌కు ఘన సత్కారం ▶▶ యోగా విశిష్టతన వివరించిన వక్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విశ్వజ్యోతి ఉచిత యోగా, బుద్ద యోగా వారి ఆద్వర్యంలో వనస్థలిపురంలోని హుడా పార్క్‌లో సుమారు వంత మందితో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ యోగా అసోసియేషన్ తరపున పురోహిత్ బ్రిజ్‌భూషన్ ముఖ్య అతిథిగా హాజరై యోగా అభ్యాసం చేయిస్తూ ఆసనాలు, ప్రాణాయామం గురించి వివరించారు. నేటి జీవన శైలిలో రావలసిన మార్పులని తెలిపారు. యోగా గురువులు అల్లాడి పరమేశ్వర్, పవన్‌వర్మలు ఆరోగ్య సమాజానికి చేస్తున్న సేవలకు గాను వారిని యోగా సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం ఆరోగ్యకరమైన రాగిజావ, మొలకెత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్ ఈ సందర్భంగా సభ్యులకు పంపిణీ చేశారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో పాటు ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకుంటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా యోగా గురువు అల్లాడి పరమేశ్వర్ తెలిపారు. ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతి రోజు ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు పెంటపాటి, ఎన్జీఓస్‌కాలనీ ప్రసిడెంట్ జైపాల్‌రెడ్డి, వాసవి క్లబ్ ప్రసిడెంట్ శ్రీనివాస్, ఫెవికాల్ కంపెనీ ప్రతినిధులు, నవీన్, అచ్యుత రావు, శైలజ, సత్య, శ్రీ లత, డా. శూలపాణి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, విట్టా ధూరయ్య, చంద్రమోళి పాల్గొన్నారు.

## 'అరుణ' పుస్తకావిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఆచార్య అనుమాండ్ల భూమయ్య(ప్రొఫెసర్) సాహిత్యసమాలోచన -పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో జరిగింది. దూళిపాళ అరుణ ఈ పుస్తకాన్ని రచించారు. ప్రొ.సాగి కమలాకరశర్మ, డా.ఏనుగునరసింహారెడ్డి, నెల్లుట్ల రమాదేవి, ప్రొ.కసిరెడ్డి వెంకటరెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. కిన్నెర-రఘురాం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డినికల్సి వినతిపత్రం అందజేసిన లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారి దేవాలయ కమిటీ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన అత్యంత వైభవంగా నిర్వహించే లాల్‌దర్వాజా బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి దేవాలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. గురువారం హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే దానం నాగేందర్,రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ కె.వెంకటేష్, కన్వీనర్ జి. అరవింద్‌కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బి. మారుతి యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి ఏ. వినోద్‌కుమార్ తదితరులుకల్సి సి.ఎం. రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కల్సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సి.ఎం. రేవంత్‌రెడ్డికి పట్టు శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం వారు సి.ఎం. రేవంత్‌రెడ్డితో మాట్లాడుతూ జూలై,19 వ తేదినుంచి జూలై,29వ తేదివరకు జరుగనున్న లాల్ దర్వాజా శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. జూలై,8,9,10వ తేదిల్లో దేశ రాజధాని ఢిల్లీలో లాల్ దర్వాజా అమ్మవారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అమ్మవారి పదవ వార్షిక బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వ హాయంలో అమ్మవారి ఆలయాన్ని విస్తరణ చేస్తామని హామీ ఇచ్చినా నేటికి ఆ పనులు ప్రారంభానికి నోచుకోలేదని వారు చెప్పారు. పది సంవత్సరాలుగా ఆలయ విస్తరణ పనుల ప్రారంభంకోసం రాష్ట్ర ప్రజలు,భక్తులు ఏదురుచూస్తున్నారని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకుని,ఆలయ విస్తరణ పనులను ప్రారంభించాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.అందుకు సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులకు తగిన ఆదేశాలు జారీచేస్తామని తగిన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్..జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని తిరుమలనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఏఎన్ఎం నాగుభాయి తో కలిసి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ నులిపురుగుల నిర్మూలన గోలీలను వేశారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ అపరిశుభ్రత వల్లే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయని, చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోకపోవడం, పరిసరాలు శుభ్రంగా లేకపోవడం, కలుషిత ఆహారం వల్ల ఇవి సంక్రమిస్తాయని అన్నారు. పిల్లల్లో ఆకలి మందగించడం, తరుచూ విరేచనాలు చేసుకోవడం, పోషకాహారం తినక బరువు తగ్గిటం, రక్తం తగ్గిపోయి బలహీనంగా కనిపించటం లాంటి సమస్యలన్నీ ఈ యొక్క నులి పురుగుల నిర్మూలన గోలీల ద్వారా తగ్గించవచ్చని అన్నారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధనోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, స్థానిక నాయకులు ఉల్లెం బాలరాజు, గుమ్మడి జంపాల్ రెడ్డి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులకు స్వాగతం పలికిన బీజేపీ సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసి స్వరాష్ట్రానికి విచ్చేసిన గంగాపురం కిషోర్ రెడ్డి, బండి సంజయ్‌కి జిల్లా బీజేపీ ప్రదాన కార్యదర్శి, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి బేగంపేట ఎయిర్‌పోర్ట్ నందు సాదరంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాతో సత్కరించారు.

## ప్రభుత్వ టీచర్ల పదోన్నతుల్లో స్పష్టత కరువు

**-10 వేల పదోన్నతులు అవాస్తవం -జి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ ఆరోపణ**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రస్తుతం విద్యాశాఖ చేపట్టిన పదోన్నతుల్లో పదివేల మంది టీచర్లకు పదోన్నతి లభిస్తుంది అనడం అవాస్తవమని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ( జి టి ఏ ) రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ ఆరోపించారు. కేవలం 6 నుంచి 7వేల మందికి మాత్రమే పదోన్నతులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. గురువారం ఆయన సంఘం కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు సబ్జెక్టులలో పదోన్నతులు పొందే అవకాశం ఉండడంతో ,టీచర్లు తమకు నచ్చిన సబ్జెక్టులోనే పదోన్నతి పొందుతున్నారని తెలిపారు. కాగా మిగిలిన సబ్జెక్టులలో ఖాళీలు అలాగే ఉండడంతో, ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక పదోన్నతుల ప్రయోజనం విఫలమవుతుందని అన్నారు. కనుక విద్యాశాఖ అధికారులు ఈ విషయాన్ని గుర్తించాలని చెప్పారు. ఖాళీగా మిగిలిన సబ్జెక్టులను ఈ షెడ్యూల్లోనే మిగిలిన టీచర్లలో వారి సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ‘సప్తపదిలో తోడునీడ’ సత్కారాలు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మన వివాహ వ్యవస్థగొప్పదని దక్షిణ మధ్యరైల్వే పూర్వ జనరల్‌మేనేజర్ సి.రామకృష్ణ పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ప్రణయ కలహాలు ఉన్నా దాంపత్యబంధాన్ని నిలుపుకునే దేశం భారతదేశమని అందుకే ప్రపంచదేశాల్లోనే ఇది విశిష్ట సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. నాగవర్ధని(సంగీతం)-విశ్వనాథ్, కామేశ్వరరావు(కార్టూనిస్టు)-విశ్వనాథశైలజ, తిరుమలేశ్వరరావు(కళారంగం)-రాజేశ్వరి, కృష్ణమోహన్(సైకాలజిస్టు) -జడచర్లసునీత,పి. సునీత(వాయిస్ ఓవర్)-రమేశ్, కుప్పాపద్మిని(టీవీ యాంకర్)-అరుణ్‌కుమార్, ఆర్.సైదులు(జానపద సంగీతం)-శ్రీలక్ష్మి, .....వీరికి సప్తపదిలో తోడునీడ పురస్కారాన్ని ప్రదానం చేసారు జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో ఈ కార్యక్రమం జరిగింది.. సి.రామకృష్ణ,డా.కుసుమ భోగరాజు,డా.చిల్లారాజశేఖర్‌రెడ్డి, డా.కేవీబీ వసంతరాయులు,డి.శ్రీదేవిలు అతిథులుగా హాజరయ్యారు. సంస్థ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. నీరజ అనకాపలి (వ్యాఖ్యానం)అందించారు.. డా.సజని వల్లభనేని డైరెక్టర్ శ్రీకీర్తి నృత్య అకాడమీ శిష్యులచే సంప్రదాయ నృత్యాల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది.

## డిప్యూటీ సీయం భట్టి విక్రమార్కకు చేపూరి శంకర్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త చేపూరి శంక ర్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సొసైటీ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేపూరి శంకర్‌తో పాటు మాల మహానాడు అధ్యక్షులు జి.చెన్నయ్య, రాజేష్, సిహ చ్. చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరుణ్ డెవలపర్స్ రమేష్ నాయుడు జన్మదిన వేడుకలు

**పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సంజయ్‌కుమార్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవరుణ్ డెవలపర్స్ చైర్మన్ రమేష్ నాయుడు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొని ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వరుణ్ డెవపర్స్ కార్యాలయంలో రమేష్ నాయుడును కలిసిన స్ఫూర్తి సేవా సమితి అద్యక్షులు కె. సంజయ్‌కుమార్ ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. వ్యాపార రంగంలో మంచి పేరు ఉన్న రమేష్ నాయుడు రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో మరింత రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అక్రమ నిర్మాణాలను అరికట్టాలంటూ డీసీకి వినతి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి సర్కిల్-20 పరిధిలోని కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్, సిద్ధిక్ నగర్ కాలనీల్లో కొనసాగుతున్న ఆక్రమ నిర్మాణాలను అరికట్టాలంటూ శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ రజని కాంత్ రెడ్డికి సిద్ధిక్ నగర్ వాసులు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లను ఆక్రమిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా 5 అంతస్తులకు పైగా నిర్మాణాలను కొనసాగిస్తుండడంతో స్థానికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్లు డీసీకి తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీ రజినీకాంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. 60 నుంచి 100 గజాలలో 6 అంతస్తులు నిర్మిస్తుండడంతో డ్రైనేజీ, మంచినీటి, పార్కింగ్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నిర్మాణాలపై నుంచి ఇటుకలు, స్టీల్ పడుతుండడంతో పక్కన వారు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు. వినతి అందజేసిన వారిలో కొండాపూర్ బీజేపీ ఎస్సీ మోర్చ ప్రెసిడెంట్ చందు, కాలనీ వాసులు శంకర్, రాజు, విజయ్, యాదయ్య, కేతన్, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

**– అధికారులకు సీఎన్. రెడ్డి విజ్ఞప్తి**



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో ప్రజలు ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సంబంధిత శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బ్రహ్మశంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సీఎన్.రెడ్డి స్థానిక సమస్యలపై గురువారం సమావేశం నిర్వహించారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రహ్మత్‌నగర్ చౌరస్తా అభివృద్ధి అలాగే కార్మికనగర్ నుండి కూడలి వరకు రోడ్డు విస్తరించడంతో రాకపోకలు సాగించడానికి డివిజన్ ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఎస్పీఆర్‌హిల్స్ ప్లే గ్రౌండ్‌లో విద్యుత్ దీపాల ఏర్పాటు, ఏలాంటి ఇబ్బందులు లేకుండా మురుగు నీరు తరలడానికి డ్రైనేజి పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ప్రతీ బస్తీలో అవసరం లాంటి పలు సమస్యలను బస్తీల నాయకులు, కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. ఉన్నత అధికారులకు మీ సమస్యలను వివరించి సాధ్యమైనంత త్వరలో పరిష్కారాం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమీషనర్ సేవా ఇస్లావత్ నాయక్ నాయకులకు, ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్, టౌన్‌ప్లానింగ్ విభాగం ఏసీపీ రాణి, విద్యుత్ శాఖ స్ట్రీట్‌లైట్స్ ఈఈ మల్లిఖార్జున్, వాటర్‌వర్క్స్ మేనేజర్ రాజేందర్, మున్సిపల్ శాఖ శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, పలు శాఖల అధికారులు,సిబ్బంది, పలు బస్తీల అధ్యక్ష్యులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించండి

**-ప్రమాదాలు నివారించండి - జి. శంకర్ రాజు**



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ జి. శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్, బేగంపేట్ వైద్య సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. సిగ్నల్ పడ్డప్పుడు ఆగే ఓపిక కూడా కొందరు వాహనదారులకు లేకుండా పోతుండటం బాధాకరం. తొందరగా వెళ్లాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణం. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023 లో 65,413 %డ% 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 5000 వరకు జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. 2023 సంవత్సరంలో 6173 మంది, 2024 సంవత్సరంలో 3300 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి టి. టి. ఐ బేగంపేట్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని చెప్పారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని కారులో ప్రయాణం చేయునప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి అని సూచించారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమములో సుమారు 100 మంది వైద్య సిబ్బంది, ప్రసాద్- హెచ్ ఆర్ , డాక్టర్ దీపక్ , త్రిపాఠి - సెక్యూరిటీ ఆఫీసర్ , కుమార్, స్వామి , గాయత్రి కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ మరియు జి. శంకర్ రాజు–, ఏసీపీ టి టి ఐ బేగంపేట వారి సిబ్బంధి పాల్గొన్నారు.